నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 9, మే 2024 8 పేజీలు





## ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి

- ఓటు మన జన్మ హక్కు
- ఉద్యోగులు, సిబ్బందితో ఓటరు అవగాహణ ర్యాలీ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు



8లో...

# మిగిలింది మూడు రోజులే



- మిన్నంటిన అభ్యర్థుల ప్రచారాలు
- ఇంటింటి ప్రచారంపై ఫోకస్
- పోలింగ్ శాతం పెంపునకు చర్యలు
- ఓటు హక్కు వినియోగించుకోవాలంటున్న అధికారులు
- నిరంతరం పోలింగ్ కేంద్రాల పరిశీలన

వివరాలు 2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్ సభ ఎన్నికల ప్రచారం సమయం దగ్గర పడుతుంది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. మరో మూడు రోజులు మాత్రమే అభ్యర్థులు ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నేతలను ఆహ్వానించి సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించారు. భారీగా జన సమీకరణ చేసి ప్రచారం చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రచార గడువు దగ్గర పడడంతో సభలు, సమావేశాలకు స్వస్తి పలికి ఇంటింటి ప్రచారంపై ఆయా పార్టీ అభ్యర్థులు దృష్టి సారిస్తున్నారు. శనివారం సాయంత్రం మైకులు మూగబోను ఉన్నాయి. పాటలు, ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టి పోలింగ్ నిర్వహణపై దృష్టి పెట్టనున్నారు. ఈ నేపథ్యంలో రానున్న మూడు రోజులు అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారము చేపట్టి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించనున్నారు. ఇప్పటికే బీఎల్‌ఓలు పోల్ చిట్టీలను పంపిణీ చేశారు. ఓటర్లు ఏ కేంద్రాల్లో ఓటు వేయాలో తెలుసుకున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటు వేశారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి వేయాల్సి ఉంటుంది. ఎండ తీవ్రత కారణంగా ఇక ఈ మూడు రోజులు ఇంటింటి ప్రచారమే చేయనున్నారు.

- క్యాడర్‌ను పెంచబోయి కోవర్టులు పెరిగే అవకాశం
- ప్రధాన పార్టీలలో కలవరపాటు
- అసంతృప్తితో 'చేయి'జారనున్న పార్లమెంట్ స్థానం
- తీవ్ర నిరుత్సాహంలో క్యాడర్
- విలక్షణమైన ఓటర్ తీర్పు ఎటువైపో ..?




# అయారం .. గయారం ..

చేరికలు తెస్తున్న చీలికలు

2లో...

భువనగిరి, ప్రభాతవార్త : భువనగిరి పార్లమెంట్ పరిధిలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులను అయారం .. గయారం చేస్తూ వివిధ పార్టీలలో చేరుతున్న నేతలతో కొంపముంచే వాతావరణం కనిపిస్తుంది. గతంలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు సమాచారం లేకుండా పార్టీలోకి చేర్చుకుంటుండడంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడ్డ తమకు ప్రాధాన్యత లేకుండా పోతుందని వివిధ పార్టీల నాయకులు ఆందోళన చెందుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి పార్టీన పార్టీలోకి చేరికలు ఊపందుకోవడంతో గతంలో ఉన్న క్యాడర్‌కు సమన్వయం కుదరక అసలికే ప్రమాదం దాపురించే పరిస్థితులు కనిపిస్తుండడంతో ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థుల భవితవ్యం తీవ్ర ప్రభావాలు చూపే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

# మురికి కూపంగా ప్రభుత్వ ఆస్పత్రి



- ఆస్పత్రిలో కుక్కల స్వైర విహారం
- రోగుల ఇక్కట్లు
- ఆస్పత్రి ఆవరణలో వాహనాల పార్కింగ్
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ ..?

మఠంపల్లి, ప్రభాతవార్త : కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే స్థోమత లేక అనునిత్యం అనేక రోగాలతో ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే రోగులకు సరైన వైద్యం అందించేందుకు సరైన డాక్ట ర్లు లేకపోయినా ఆస్పత్రి ఆవరణలో రోగులు ప్రశాంతంగా కూరు ్చనేందుకు వీలు లేకుండా మురికికూపంగా గత కొని ్న నెలలుగా ఆస్పత్రిలో ఎవరు ఉండటం లేదు అన్న చందంగా మఠంపల్లి ప్రభుత ్వ ఆస్పత్రి ఆధ్వాన ్నంగా తయారైంది. ఆస్పత్రి లోపల, ఆరుబయట చెత్తా చెదారంతో నిండిపోయి మురికికూపంగా తయారైంది. ప్రధాన రహదారికి పక్కనే ఉన్నా నిత్యం అధికారులు ఆస్పత్రి ముందు నుంచే వెళుతూ ఉంటారు.

2వ పేజీలో...



# ఆగం ఆగం చేసిన అకాల వర్షాలు

అరిగోసలుపడుతున్న అన్నదాతలు

గుండాల, ప్రభాతవార్త : మంగళవారంసాయంత్రం కురిసిన అకాల వర్షాలు అన్నదాతలను అతలాకుతలం చేశాయి. యాదాద్రి జిల్లాపరిధిలోని గుండాల, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్, ఆలేరు, బొమ్మలరామారం, వలిగొండ మండలాలతో ఇతర ప్రాంతాల్లో అకాల వర్షాలు భారీగా కురవడంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యపు రాశులు తడిసి ముద్ద అయ్యాయి.

8

# మిగిలింది మూడు రోజులే

మొదటి పేజీ తరువాయి

ఎండలు మండుతున్నప్పటికీ ప్రచారం విషయంలో మాత్రం అభ్యర్థులు వెనకడుగు వేయలేదు. సభలు, సమావేశాలు నిర్వహించడంలో ఎవరికి వారే ముందు వరుసలో నిలిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో కాంగ్రెస్, బీజెపి, బీఆర్‌ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోరు సాగుతుంది. ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నేతలు ఉమ్మడి నల్లగొండ జిల్లాను చుట్టుముట్టి విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టారు. ప్రచారానికి మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఇక అభ్యర్థులే ప్రచారాన్ని వేగవంతం చేసి పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు. ఇది ఇలా ఉండగా అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణలో లోపాలు చోటు చేసుకోకుండా పకడ్బందీ, పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతం పెంపుకు సహకరించాలని కోరుతున్నారు. ఎండ తీవ్రతల నేపద్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆయా నియోజకవర్గాలకు ఈవీఎంలను పంపారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 22 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఒక్కొక్క కేంద్రంలో 2 బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి బ్యాలెట్ యూనిట్‌లో 16 గుర్తులు, రెండో బ్యాలెట్ యూనిట్‌లో మిగిలిన గుర్తులను ఉంచుతారు. ఓటు వేసిన తర్వాత ఎవరికి ఓటు వేశాం చూసుకునేందుకు వివి ప్యాట్లను అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో మూడు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా ఈసారి పోలింగ్ శాతం పెంపులక్షంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. 2019లో నమోదైన పోలింగ్ శాతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం తక్కువ అయిందో లెక్కలు చూసి అందుకు అనుగుణంగా పోలింగ్ శాతం పెంపుపై దృష్టి సారించారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 2061 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఐదుగురు సిబ్బంది పోలింగ్ నిర్వహించేలా నియమించారు. 148 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించారు. సదరు కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను నియమించనున్నారు. 1800 పోలింగ్ స్టేషన్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల విధుల నిమిత్తం 249 మంది మైక్రో అబ్జర్వర్లు, జనరల్ అబ్జర్వర్లను నియమించారు. అదేవిధంగా నిరంతర పర్యవేక్షణ చేయనున్నారు. భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 2141 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 15 శాతానికి పైగా కేంద్రాలు మారుమూల గ్రామాలలో ఉండడంతో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కేంద్రాల వద్ద టెంట్లు, మంచినీరు, విద్యుత్తు, మెడికల్ కిట్లు, అందుబాటులో ఉంచేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు రంగంలో నిలిచారు. మిగిలిన అభ్యర్థులు పలువురు చిన్న పార్టీలకు చెందినవారు కాగా, మరి కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. చిన్న పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు పోటీల్లో నిలవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల మెజార్టీపై ప్రభావం చూపుతుంది. ఓట్లు చీలుతుండడంతో గెలుపు ఓటమి విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఏదైనా ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య మాత్రమే ఉత్కంఠ పోరు జరుగుతుంది. 2014లో భువనగిరి నియోజకవర్గంలోని బూర నర్సయ్య గౌడ్ గెలుపొందగా, నల్లగొండ నుండి గుత్తా సుఖేందర్ రెడ్డి గెలుపొందారు. 2019లో భువనగిరి నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందగా, నల్లగొండ నుండి ఉత్తమ్ కుమార్ రెడ్డి లోక్‌సభ సభ్యుడిగా గెలుపొందాడు. గత రెండు ఎన్నికల్లో మెజార్టీ పరిశీలిస్తే తక్కువగానే ఉంది. దీంతో ఈ సారి పోలింగ్ శాతాన్ని మరింత పెంచేలా ఒకవైపు అధికారులు, మరోవైపు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కృషి చేస్తున్నారు. కాగా పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్ది అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది మరింత నిఘా పెంచారు. జిల్లా పరిధిలో, అంతర్ జిల్లా సరిహద్దుల చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో ఈ 3,4 రోజులు తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నారు. అక్రమ రవాణాపై నిఘా ఉంచి కట్టడి చేసేందుకు, ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది చర్యలు చేపట్టారు.

# అయారం .. గయారం ..

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా ,ఇటీవల ఒక రాజకీయ పార్టీ నుంచి మరో రాజకీయ పార్టీలో చేరి కండువలు కప్పుకున్నప్పటికి అక్కడ జరిగే అంతర్గత సమాచారాన్ని ప్రత్యర్థి పార్టీలకు చేర వేస్తుండడంతో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే ద్వితీయ శ్రేణి నాయకులు సైతం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. కాగా పోటీలో ఉన్న అభ్యర్థులు వివిధ పార్టీల నుంచి చేరికలు జరిగితే తమ విజయం సునాయసం అని భావించిన అభ్యర్థులు ఆశించిన ఫలితాలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో సమన్వయం కొరవడుతుండడంతో అసలికే ఏమైనా నష్టం ఏర్పడుతుందోనని పోటీలో ఉన్న అభ్యర్థులను కొంత గందరగోళానికి గురి చేస్తుంది. ఈ సమస్యను ఇటీవల ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి పసిగట్టి తాత్కాలికంగా చేరికలను నిలిపివేసినప్పటికి ఈ పాటికే ఆయా పార్టీల నుంచి రాజీనామాలు చేసి ఇతర పార్టీలో చేరిన గెలుపు అభ్యర్థుల గెలుపుపై కొంత నష్టం జరిగించే కార్యక్రమాలే కొనసాగుతున్నట్లు సమాచారం. కాగా .. మరో మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టనుండడంతో ఒకవైపు ప్రచారంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ముందుకు పోతున్నట్లు కనిపిస్తున్నా క్షేత్రస్థాయిలో ఇటీవల జంప్ జలానీలు ఆయా పార్టీలలో రాజీనామాలు చేసి కండువాలు కప్పుకున్నప్పటికి పార్టీని బలోపేతం చేయనున్న కొంతమంది శ్రద్ధ చూపకపోవడం ఒక ఎత్తు అయితే ఉన్న క్యాడర్‌నే తీవ్ర అసంతృప్తికి గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు మేల్కొని చేరికలకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే దశాబ్దాల తరబడి నుంచి కష్టపడి నేతలను కుర్చీలో కూర్చోబెట్టడానికి పడ్డ శ్రమ వృధా అవుతుందే తప్ప తమకు ప్రాధాన్యత లభించలేదంటూ పేరు వెల్లడించడానికి నిరాకరిస్తున్న ఒక ప్రధాన పార్టీ రాజకీయ నాయకులు ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఒక ప్రధాన రాజకీయ పార్టీలోకి చేరిన ఒక సామాజిక వర్గానికి చెందిన కీలకనేతలు ప్రత్యర్థి పార్టీలోని అభ్యర్థుల గెలుపు కోసం కోవర్టులుగా పనిచేస్తున్నారే తప్ప తాము చేరిన పార్టీ బలోపేతానికి ఇప్పటికే ఉన్న క్యాడర్‌తో పనిచేయడానికి సుముఖత చూపకపోతున్నట్లు సమాచారం. కాగా గత వారం రోజులుగా ఇటీవలనే ఒక పార్టీ నుంచి మరో పార్టీలో చేరిన నేతలే తమ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి చేరిన పార్టీల నాయకులకు సమాచారం అందకుండా రహస్య మంతనాలు జరపడమే కాకుండా అంతర్గతంగా తమ సామాజిక వర్గాలను గెలిపించుకునేందుకు తెర వెనుక పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. అయారం .. గయారం అనడంతో పాటు కండువాలు మార్చేసిన నేతలే పోటీలో ఉన్న అభ్యర్థులను కొంప ముచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది.

# మురికి కూపంగా ప్రభుత్వ ఆస్పత్రి







మొదటి పేజీ తరువాయి

కనీసం పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఆస్పత్రి అలా తయారైంద ని రోగులు అంటున్నారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో స్టాఫ్ నర్స్ మినహా సిబ్బంది ఎవరు లేకపోవడం, ఆస్పత్రి లోపల వీది. కుక్కలు దర్జాగా స్వైర విహారం చేస్తుండటం ఇది ఆస్పత్రియేనా అని ( పజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో ఈ ఆస్పత్రి ఉండటం, వివిధ గ్రామాల నుంచి, తండాల నుండి అను నిత్యం రోగులు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రికి వస్తూ ఉంటారు. ఆస్పత్రిలో సరైన వైద్యం అందడం లేదని, వసతులు సరిగా లేవని సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఆస్పత్రిలో రోగులకు సరైన వైద్యం అందడం లేదని రోగులు అంటున్నారు.

## ఆస్పత్రి ఆవరణలో ప్రైవేట్ వాహనాల పార్కింగ్....

నిత్యం అనారోగ్య సమస్యలతో ఆస ్పత్రికి వచ్చే రోగులకు ఆరుబయట చెట్ల కింద సేద తీరేందుకు వీల్లేకుండా అనేక ప్రైవేట్ ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చే యడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు అనేక ఇబ ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు ప్రైవేట్ వాహనాలను ఆస్పత్రి ఆవరణలో ఉంచవద్దని ఆస్పత్రి డాక్టర్‌కు, సిబ్బందికి తెలియజేసినా ఎటువంటి చర ్యలు తీసుకోకపోవడంతో రోగులు ఆస్పత్రిలోకి వచ్చేందుకు వీలులేకుండా అనేక వాహనాలు ప్రధాన ద్వారం వద్ద పార్కింగ్ చేసి వివిధ పనుల నిమిత్తం వెళ్లిపోతున్నారు. అదే సమయంలో రోగికి అత్యవసర పరిస్థితి ఏర్పడి అంబులెన్స్ ఆస్పత్రి లోపలకు వచ్చేందుకు వీలు లేకుండా వాహనాలు నిలుపుదల చేస్తున్నా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహారించడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆస్పత్రిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.



# కేంద్రంలో మోదీ.. భువనగిరిలో బూర..

## దేశాన్ని అభివృద్ధి చేసే నరేంద్ర మోదీని ఆశీర్వదించండి

**మోత్కూర్ ప్రభాతవార్త:** ప్రపంచ దేశంలో భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చిన నరేంద్ర మోదీని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చేసిన తనను గెలిపించి అభివృద్ధి పథకాలను, సంక్షేమ పథకాలను కాపాడుకోవాల్సి న బాధ్యత భువనగిరి పార్లమెంట్ ప్రజలపై ఉందని భోనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మోత్కూర్ బీజేపీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 9వేల కోట్లతో భువనగిరి నియోజకవర్గాన్ని గతంలో అభివృద్ధి చేశానని, భువనగిరిలో నిమ్స్ ఆస్పత్రి హ్యాండ్లూమ్ సెంటర్ పాడి పరిశ్రమ జనగామలో 100 పడకల ఆసుపత్రి డిగ్రీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత తనకే దక్కుతుందని ఆయన అన్నారు. సామాజిక సేవ ప్రజా సేవకుడిగా ఒక డాక్టర్‌గా భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా నిలిచానని ప్రజలను ఓట్లు అడిగే హక్కు తనకు ఉందని ఆయన కోరారు. రెండోసారి అవకాశం ఇస్తే భోనగిరి అభివృద్ధికే కాకుండా మూసి ప్రక్షాళన నిర్వహిస్తానని భువనగిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మించినట్లు హైదరాబాదులో భువనగిరి భవన నిర్మాణానికి ఈ ప్రాంత ప్రజలు వచ్చినప్పుడు అవకాశం ఉండటానికి అవకాశం ఉండే విధంగా కృషి చేస్తానని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు కాకుండా ఆరు మోసాలుగా అభివర్ణించారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి వరగబెట్టింది లేదని, అందులో భువనగిరి నియోజకవర్గాన్ని కూడా ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని గుర్తింపు తీసుకొచ్చిన నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి నియోజకవర్గాన్ని కూడా అదే రకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ అవినీతికి పాల్పడ్డ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అతి త్వరలో ప్రజల శిక్ష విధించడం ఖాయమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అధికారం అనుభవించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం చాలా మంది రాజకీయ నాయకులు జీఎస్టీ నెగ్గోట్టి తమ స్వలాభం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేశారని, వారి అంతు చూడడం బీజేపీ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కాస రవికుమార్, బీజేపీ జిల్లా నాయకులు కొనటం నాగార్జున రెడ్డి, దొంతి నరసింహ రెడ్డి, గౌరు శ్రీనివాస్, కూరాకుల వెంకన్న, తీటి సందీప్, పోచం సోమయ్య, చేకూరి మల్లేశం, సజ్జన మనోహర్, గూడ మధుసూదన్, ముత్తినేని తిరుమలేష్, కుంటి సతీష్, కందుకూరి ప్రకాష్, మరాటి అంజయ్య, చాడ మంజుల పాల్గొన్నారు.

# ప్రధాన మోదీతోనే దేశ రక్షణ, సంక్షేమం

## భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**చిట్యాల రూరల్, మే 8, ప్రభాతవార్త:** దేశ రక్షణ, ప్రజా సంక్షేమం ప్రధాని నరేంద్రమోడీకే సాధ్యమని ఆపార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ సమక్షంలో చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గంగాపురం లింగస్వామి, చెదురుపల్లి మణి, ఆవుల సాయికుమార్, చెన్నోజు మణిచందు, దుబ్బల జగన్, బాతుక నరేష్, ఈర్ల సురేందర్, ఆవుల సత్యనారాయణలతో పాటు పలువురు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తిని పెంపొందించిన ఘనత మోదికి దక్కుతుందన్నారు. బిజెపికి ఓటు వేస్తే ఇక్కడ అభివృద్ధితోపాటు మూడోసారి మోదీ ప్రధాని అవుతారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందని వారి ప్రచారాన్ని బిజెపి కార్యకర్త తిప్పుకొటాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు విస్తృతంగా తీసుకెళ్ళి బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు చెన్నోజు సాయికిరణ్‌చారి, బూత్ అధ్యక్షుడు దేవనగోని మహేష్ యాదవ్, బల్గూరి వెంకటేష్‌గౌడ్, బుంగ రాజేందర్, బల్గూరి చిన్న వెంకటేష్, బాతరాజు రఘు, ఆవుల సురేష్, బుంగ వంశీ, చింతకాయల సాయికుమార్ పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**: బొక్క జైపాల్‌రెడ్డి**

*బీబీనగర్, మే 8 ప్రభాతవార్త*



జుప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాసులు పోసుకున్న వరి ధాన్యం ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా తడిసి పోయిందని, కల్లాల్లోకి వచ్చిన ధాన్యంను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మండల రైతు బంధు మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తీవ్రమైన ఎండలను సైతం రైతులు లెక్క చేయకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంను తేమ శాతం లేకుండా ఆరపోసుకుని కాంటాల కోసం సిద్ధంగా ఉంచుకున్న వరి ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసి ముద్ద అయ్యాయన్నారు. దీంతో రైతులు చేసిన శ్రమ వృధా అయ్యిందని, తిరిగి ఆరబోయాలంటే రైతులకు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. ప్రభుత్వ నిర లక్ష్యం మూలంగానే కాంటాల జాప్యం జరిగిందని, దీంతో ధాన్యం నడిపోయిందన్నారు. ఎలాంటి షరలుతులు లేకుండా పూర్తి స్థాయిలో ధాన్యంను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

# భువనగిరి ఖిల్లాపై కాషాయం జెండా ఎగురవేయాలి

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై కాషాయం జెండా ఎగురవేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబులు కోరారు. బిజెపి బలపర్చిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పట్టణంలో బిజెపి శ్రేణులతో కలిసి 30,31,34,35,37,38 బూతుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఎన్నిక అయిన తర్వాతనే దేశంకు రక్షణ, అంతర్జాతీయ స్థాయిలో సముచిత స్థానం లభించిందన్నారు. రానున్న రోజుల్లో మోడీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమని, భువనగిరిలో సైతం బూర గెలుపుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా గత పదేళ్ల పాటు మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దూడల భిక్షం, జంగయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉష్కాగుల నాగరాజు, బుచ్చయ్య, వనం ధనుంజయ్య, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, గోశిక నీరజ, బడుగు కృష్ణ, గోశిక ధనుంజయ్య, సంపత్, బావనారుషి, గంట నవీన్, గజం ఆనంద్, భరత్, అశోక్, శ్రీశైలం, పోలోజు భాస్కరాచారి, రామాచారి, రాజపేట అశోక్, నోముల రఘునాధ్, గోశిక నరహరి తదితరులున్నారు.



# హిందువులను కించ పర్చితే సహించేది లేదు : బిజెవైఎం

*సంస్థాన్‌నారాయణపురం, మే 8 ప్రభాతవార్త*



ఎన్నికల ప్రచారంలో హిందూ దేవతలైన శ్రీరాముడు, సీతాదేవి, రాముని వంశాన్ని తూలనాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ తీరును నిరసిస్తూ బుధవారం నారాయణపురంలో బిజెవైఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ దిష ఇటబొమ్మను దగ్ధం చేశారు. కేవలం ఒట్ల రాజకీయాల కోసం ఒక్క వర్గాన్ని సంతృప్తి పర్చడం కోసం కాంగ్రెస్, బిఆర్‌ఎస్ హిందువుల మనోభావాలను దెబ్బతీయడం సరైంది కాదన్నారు. ఈ విషయాలపై హిందువులు ఏకమై ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు, ప్రధాన కార్యదర్శులు కట్కూరి శ్రీకాంత్, గూడూరి మంజునాథ్, గొల్లూరి సాయిసాగర్, జక్కర్తి గణేష్, గండూరి అంబర్నాథ్, సుర్వి వినయ్, ఉప్పల నరేష్, నవీన్; జనిగల కిరణ్, నవనీత్, గురునాథ్, సాయి, మధు, శ్రీను, నరేష్, గణేష్, అనిల్, శివప్రసాద్, మచ్చేందర్, రమేష్, నరేష్, ఉమాకాంత్, సైదులు, రాహుల్, భాస్కర్, ప్రవీణ్, సందీప్, గవ్వల రాకేష్, వంశీ, శివ తదితరులున్నారు.

# చౌటుప్పల్‌లో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలి

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*



కక్షిదారులకు ఇబ్బందులు కలుగకుండా చౌటుప్పల్‌లో అదనపు కోర్టును ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం తీర్మానించింది. బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో న్యాయవాదుల సమస్యలపై సమీక్షించి పలు తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ మక్తల్ నర్సింహా, ట్రెజరర్ పడమటి మహిపాల్‌రెడ్డి, మహిళా ప్రతినిధి స్వాతి, సభ్యులు జక్కర్తి శేఖర్, శ్రీశైలం, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, రాధాకృష్ణ, రవీందర్, ఖయ్యూం పాషా, పరమేష్, జంగయ్య, శ్రీశైలం , శ్రీకాంత్, రాఘవేంద్ర తదితరులున్నారు.

# ఉచిత స్వర్ణపురి వాహనం ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, మే 8 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో శిరీష ఫౌండేషన్ వారి సహకారంతో సమకూర్చిన ఉచిత స్వర్ణపురి వాహణంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆర్గనైజర్ చెక్క కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నారాయణపురంలో మరణించిన వారి అంత్యక్రియల కోసం స్వర్ణపురి వాహనం, ఫ్రీజర్ బాక్స్‌లను తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరపల్లి వెంకటేశం, మైలారం రాములు, నిమ్మల నరేష్, చెక్క నర్సింహా, బైకని నరేందర్, మినుగు గోపాల్, జెట్టి కృష్ణ, చింతల లింగస్వామి, నూతి సైదులు, ఉప్పరమోని లింగస్వామి, ఇటుకల కార్తీక్, కట్ట వెంకటేశం, చింతల దశరథ, ఏనుగు గణేష్, కిష్టం నవీన్, భూపని మల్లేశం, జెట్టి గణేష్, కట్ట శివ, గొసుకొండ లింగస్వామి, నూకం వంశీ, బద్దం లింగస్వామి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు పాడిగేదె, రెండు దూడలు మృతి

*చిట్యాల రూరల్, మే 8, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి అకస్మాత్తుగా భారీ వర్షంతో పాటు పిడుగుపడటంతో రైతు మైల లింగయ్యకు చెందిన పాడి గేదె, రెండు దూడలు మృతి చెందాయి. మృతి చెందిన గేదె, దూడల విలువ సుమారు రూ. 2లక్షలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. అలాగే బాధిత రైతును ఆగ్రామానికి చెందిన మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశంతో పాటు నాయకులు నూతి వెంకటేశం, కురు యాదయ్యలను బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వం తరపున నష్టపరిహారం వెంటనే అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## బంగారం దుకాణంలో చోరీ

**మాటల్లో మభ్యపెట్టి మహిళా దొంగతనం**

**సిసి కెమెరాలకు చిక్కిన ఆనవాలు**

*నార్కట్‌పల్లి, మే 8 ప్రభాతవార్త*



బంగారం షాపులో కూర్చుని యజమానిని మాటలలో మభ్య పెట్టి బంగారం చోరి చేసిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని పరమేశ్వరి జువెల్లరీ షాపులో గుర్తు తెలియని మహిళ కమ్మలు కావాలని , ధర ఎంత అని షాపు యజమాని పిన్నోజు ఉపే ంద్రా చారిని మాటలలో మభ్యపెట్టి పక్కనే ఉన్న గ్రా.17.100 ల పూజ బటువును చాకచక్యంగా దొంగిలించి అక్కడినుండి పరారైంది. విషయం తెలుసుకున్న యజమాని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై అంతిరెడ్డి వెంటనే స్పందించి సిసి కెమెరాలను పరిశీలించగా మహిళా దొంగ పనితనం కనబడింది.కేసు దర్యాప్తు చేసి అతి త్వరలో దొంగని పట్టుకుంటామని ఆయన తెలిపారు.ఎవరైనా అనుమాస్పదంగా కానీ,క్రింద ఫోటోలో కనబడుతున్న మహిళ ఆనవాలు గలవారిని కానీ ఎక్కడైనా చూసినా తమకు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్వర్ణకారులు అప్రమత్తంగా ఉండి తమ షాపులో వచ్చే వారిని అనునిత్యం గమనిస్తూ ఎటువంటి మోసాలకు బలికావద్దని బిసి యువజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గం సభ్యులు స్వర్ణకారులను కోరారు.

# శ్రీకాలాడి ఆది శంకర మఠం తెలంగాణ ట్రస్టు చైర్మన్‌గా మురళి ప్రమాణ స్వీకారం

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*



శ్రీ కాలాడి ఆది శంకర మఠం తెలంగాణ ట్రస్టు చైర్మన్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బొబ్బిళ్ల మురళి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ట్రస్టు ప్రతినిధులతో శ్రీ కలాడి ఆది శంకర పీఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామినీ దేవి జ్ఞానాంబ నిషితానందగిరి ట్రస్టు చైర్మన్‌గా మురళి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఉన్ని కృష్ణన్ నంబూద్రిలను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఆది శంకర జయంతి వేడుకలను ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఐదు రోజుల పాటు అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశం, చెరుక లింగస్వామి, విగ్నేష్ తదితరులున్నారు.

# చిన్నోడిని ఆడించిన ప్రధాని

### నా యువ మిత్రుడిని కలిశానంటూ ట్విట్టర్‌లో మోదీ పోస్ట్



**రాజాపేట ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లాలో బుధవారం పర్యటించిన ప్రధాని మోదీ లక్ష్మీపురం వద్ద బాలుడిని కాసేపు ఆడించి అట్టి ఫోటోను ప్రధాని ట్విట్టర్‌లో నా యువ మిత్రుడుని కలిసా అంటూ పోస్ట్ చేశారు. రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన చాందిని ఠాగూర్ వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన దూద్ ఉదయ్ ప్రసాద్ దంపతుల కుమారుడు జయంత్ ప్రసాద్‌ను ప్రధాని మోదీ తన వాహనంలో కూర్చుని ఆడించారు. కాసేపు చిన్నోడితో సరదాగా ఆడుకొని అట్టి ఫోటోను ప్రధాని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. నా యువ మిత్రుడిని కలిశా అంటూ ప్రధాని క్యాప్షన్ ఇవ్వడంతో మరింత ప్రత్యేకత సంతరించుకుంది. జాల గ్రామానికి చెందిన చాందిని కొడుకును ప్రధాని మోదీ ఆడించడంతో ఆలేరు నియోజకవర్గంలో అట్టి ఫోటో పలు సోషల్ మీడియా గ్రూపులలో చక్కర్లు కొడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనేక గ్రామాలలో చర్చ కొనసాగింది. చాందిని పుట్టిన ఊరైన జాల, రాజాపేట మండలంలో బీజేపీ శ్రేణులతో పాటు పలువురిలో సంతోషం నెలకొంది. చదువుకునే సమయంలో చాందిని తోటి విద్యార్థి స్నేహితుడు అయిన కోయ మధు మోదీ సింప్లిసిటీ పట్ల దేశం గర్వించ దగ్గ నేతగా కొనియాడారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి





**భువనగిరి ప్రభాతవార్త :** ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని, అందుకోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లు హనుమంతు కే.జండగే అన్నారు. బుధవారం రాయగిరిలో నిర్వహించిన పోలీసు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 13న ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ప్రశాంతంగా, పారదర్శకంగా ఓటు వేసే ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమకు వచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని, ఓటు వేయడం మన బాధ్యత అని అలాంటి బాధ్యతను విస్మరించవద్దని కోరారు. ఎన్నికల కమీషన్ పోలింగ్ రోజున సమయం ఒక గంట అదనంగా పొడిగించడం జరిగిందని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగులకు కోసం వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మెడికల్ కిట్లతో, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో, త్రాగునీరు, నీడ కోసం టెంట్లు, టాయ్లెట్స్ వసతులు కల్పించడం జరిగిందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నదని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, మద్యం, డబ్బులు, తదితర బహుమతులు ఇవ్వజూపినా, ఎన్నికల నిబంధనలను అతిక్రమించినా సి విజిల్ యాప్ ద్వారా, అలాగే 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. అది తమ బాధ్యతగా గుర్తించాలని, ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రతి స్థాయిలో పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేశామని, ఎలాంటి భయాలు లేకుండా ్రపజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, ఎసీపీ రవికిరణ్ రెడ్డి, సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్‌హెచ్ఓ సంతోష్, సీఐఎస్ఎఫ్, ఏఆర్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.



# గుర్రం బీడు చెరువు ధ్వంసం

### రైతుల ఆంధోళన







**మర్రిగూడ, 8మే, ప్రభాతవార్త:** ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో మంజూరు చేయబడి 30సంవత్సరాల క్రితం నిర్మించదబడిన గుర్రం బీడు చెరువును ధ్వంసం చేయడంతో రైతులు ఆంధోళన చేస్తున్న సంఘటన మర్రిగూడ మండలం తానేదారిపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా చోటు చేసుంది. వివరాల్లోకి వెళితే.. సర్వే నెంబర్ 656లో చెవిటికొండ గుట్ట పోసి గుండ్ల నడుమ నిర్మించిన సుమారు 400నుంచి 500ల మీటర్ల పొడవుగల గుర్రం బీడు గుంట చెరువును అదే గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందార్లు ధ్వంసం చేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 40 లక్షల నిధులకు మేరకు ఈ చెరువు నిర్మాణం చేపట్టడం జరిగిందని రైతులు వెల్లడించారు. దీంతో భూగర్భ జలాలు అధిగమించి చెరువు కింద ఉన్న కనీసం 20మందికి పైగా రైతులు భూములు 100 ఎకరాలకు సేద్యం కావడం కోసం ఈ చెరువును నిర్మించినట్లు తెలిపారు. కాగా ఎలాంటి అనుమతులు లేకుండా తమ ఇష్టారాజ్యంగా ఆ గ్రామ పెత్తందార్లు యంత్రాల సహాయంతో రిబిట్‌మెంట్ నిర్మాణం కోసం వినియోగించిన పెద్ద పెద్ద రాళ్లను ధ్వంసం చేశారు. ఇట్టి విషయంపై తక్షణమే చర్యలు చేపట్టాలని మర్రిగూడ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. అదేవిదంగా ఇరిగేషన్ అధికారులకు కూడా సమాచారం అందించినట్లు తెలిపారు. సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ఆంధోళన చేపట్టారు. చెరువులో ఉన్న కంపచెట్లను తొలగిస్తున్న నెపంతో అందులో ఉన్న తాడిచెట్లను, అదేవిదంగా గతంలో కట్ట రిబిట్‌మెంట్ నిర్మాణానికి వినియోగించిన పెద్ద పెద్ద రాళ్లను సైతం గుంటలు తీసి పూడ్చివేస్తున్నారు. తక్షణం వాల్టా చట్టం కింద ఎక్సైజ్ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇరిగే షన్ అధికారులు తక్షణం స్పందించి అట్టి చెరువును పున: నిర్మాణం చేపట్టి విధ్వంసానికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, భూగర్భ జలాలు ఎండిపోకుండా తమ పంటలైన బత్తాయి, నిమ్మ, మామిడి, సపోట వంటి తోటలు ఎండిపోకుండా కాపాడాలని రైతులు సంబందిత అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఆందోళన చేపట్టినవారిలో మునగాల శ్రీనివాస్‌రావు, కడారి ఎర్రయ్య, ,పోచమ్మ, మమత, బండి లక్ష్మయ్య, సోమయ్య, నరసింహ, పగడాల యాదయ్య, జంగమ్మ, అలివేలు, తదితర రైతులు పాల్గొన్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త ఇరిగేషన్ శాఖ జిల్లా ఉన్నతాధికారి ఈ.ఈ. రాములను వివరణ కోరగా, చెరువును ధ్వంసం చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని, వెంటనే చట్టపరంగా విచారణ చేపట్టి పున:నిర్మాణం చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి రైతులకు తగిన న్యాయం చేస్తామని ఈ.ఈ. హామీ ఇచ్చారు.

# ఆవిరి అయిపోయిన మామిడి రైతుల ఆశలు

### గాలి దుమారాలకు నేల రాలిన మామిడికాయలు

### వేల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతాంగం

### కోదాడ డివిజన్‌లో అనంతగిరి, నడిగూడెం, మునగాల మండలాల్లో మామిడి తోటలకు భారీ నష్టం







**కోదాడ రూరల్, ప్రభాతవార్త:** కోదాడ డివిజన్‌లో నడిగూడెం, అనంతగిరి, మునగాల, చిలుకూరు, కోదాడ మండలాల్లో సుమరు పదివేల ఎకరాలు మామిడి తోటలు సాగుతున్నాయి. ఏడాది వర్షాభావ పరిస్థితులతో అంతంత మాత్రం మామిడి తోటలు కాశాయి. మరో రెండు వారాల్లో మామిడికాయలు కోతకు వచ్చే దశలో గాలి దుమారాలు మామిడి తోటల రైతాంగాన్ని దెబ్బతీశాయి. పెట్టుబడులైనా వెళ్తాయని భావించిన రైతాంగం ఆశలు ఆవిరి అయిపోయాయి. గత రెండు మూడు రోజుల నుండి భారీగా వీస్తున్న గాలి దుమారాలు వడగండ్ల వర్షాలు మామిడి రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయి. వేల ఎకరాల్లో సాగైనా మామిడి కాయలు నేల రాలిపోయాయి. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి తోటలను సాగు చేశామని, చేతికొచ్చిన పంట నేలరాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన అప్పులు తీరేదెలా అని ఆవేదన చెందుతున్నారు. మామిడికాయల మార్కెట్ ధరలు రైతాంగానికి అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో గాలి దుమారాలు కోలుకోలేని దెబ్బతీసాయి. రాలిన కాయాలకు సగం ధర కూడా ఉండదని రైతాంగం వాపోతున్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేయించి మామిడి తోటల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు. మరో ప్రక్క మామిడి తోటలు కౌలుకు తీసుకున్న రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే తోటల యజమానులకు డబ్బులు చెల్లించామని గాలి దుమారాలు వర్షాల కారణంగా కాయలు రాలిపోయాయని తాము భారీగా నష్టపోయామని మామిడి తోటల కౌలు రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. నష్టపరిహారాల చెల్లింపులో కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అర్టీసి ఉద్యోగులకు ఉచిత అరోగ్య పరీక్షలు

## నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి



మిర్యాలగూడ, మే 8 ప్రభాతవార్త

ఉద్యోగి అరోగ్యమే సంస్థ మహాభాగ్యంగా భావించి సమస్త మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్నార్ వినూత్నంగా ప్రవేశపెట్టిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ఆశించిన ఫలితాలతోముందుకెళ్తుంది. అందులో భాగంగానే బుధవారం స్థానిక అర్టీసి డిపోలో రెండో విడత గ్రాండ్ హెల్త్ కార్యక్రమాన్ని నల్లగొండ రీజనల్ మేనేజర్ శ్రీదేవి,ఉప రీజనల్ మేనేజర్లు మాధవి, శివశంకర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అమె ఉద్యోగుల ఉచిత అరోగ్య పరీక్షల వివరాలతో పాటు, వాటి వల్ల ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలు, సమస్త మనుగడకు సంపూర్ణమైన అరోగ్యంతో ఉద్యోగులు ఉండాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగులపై ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా, విధి నిర్వహణలో అలసట లేకుండాచురుకుగా విధులు నిర్వహిస్తే వారి అరోగ్యంతో పాటు సంస్థ అదాయం పెరుగుతుందన్నారు. ఏ ఉద్యోగైనా చిన్నపాటి అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు, చికిత్స అందించేందుకుచర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, సిఐ భారతిబాయి, ఎఫ్ఎం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అర్డీఓకు వినతి



మిర్యాలగూడ, మే 8 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లిలో ఉన్న భాస్కరరావు చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ అర్డీఓకార్యాలయం ఎదుట చెరువు మత్స్యకారుల అధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కరరావు చెరువులో కొందరు జెసిబి, ట్రాక్టర్లతో అక్రమంగా నల్లమట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో పాటు చెరువు విస్తీర్ణం 131 ఎకరాల్లో సుమారు 16 ఎకరాలు కబ్జాకు గురైందని కొందరు ముఠాగా ఏర్పడి జేసిబి, ట్రాక్టర్లతో చెరువు మట్టిని అక్రమంగా తరలించి అమ్ముకోవడమే కాకుండా శిఖం భూమి కబ్జాకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కబ్జా చేరనుండి కాపాడి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదయ్య, అంజనేయులు, శ్రీను, కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో ఫాసిస్టు బిజెపిని ఓడిద్దాం

## పివైఎల్ జిల్లా అధ్యక్షుడు నాగయ్య



అత్మకూరు(ఎస్),7మే,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు(ఎస్) మండల తుమ్మలపహాడ్ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య పాల్గొని మాట్లాడుతూ మన్యం వీరుడు ,గెరిల్లా పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.స్వాతంత్ర్య పోరాట ఇలాంటి యువ కిషోరాలు గెరిల్లా,సాయుధ పోరాటాలు చేసి ప్రాణత్యాగాలకు సిద్ధపడి బ్రిటిష్‌వారిని తరిమి కొట్టారని అన్నారు.76ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో దేశ ప్రజలలో పేదరికం,అసమానతలు ఉన్నాయని, నేటి బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పులు ఊబిలోకి నెట్టిందని ప్రజా సమస్యలు పట్టించుకోకుండా విద్వేషాలు రెచ్చగొడుతుందని అన్నారు.బిజెపి ఫాసిస్టు విధానాలతో దేశ ప్రజలను వంచిస్తుందని,విద్వేషపూరిత రాజకీయాలనుండి బయటపడి మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పివైఎల్ మండల నాయకులు పోతురాజు ప్రతాప్, కొరివి అంజయ్య, అల్లి వీరయ్య,వరికుప్పల మల్లయ్య, లింగ మల్లమ్మ, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద బుధవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక పార్లమెంటు ప్రభారి ఉదయ్ ప్రారంభించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 500 మందికిపైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజేశ్వర్ గుప్తా, పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి రాజా, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, పొద్దుటూరి మహేష్, మార్త సంతోష్, ఉప్పల శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, పుల్లూరు శ్రీను, బుడమ సత్యనారాయణ, బెజగం నాగభూషణం, ఇమ్మడి నర్సిములు, నిశాంత్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణం జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్, సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.



## మిర్యాలగూడ వార్త

# ఈదురు గాలులకు ఇళ్లు ధ్వంసం

మిర్యాలగూడ, మే 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో ఇటీవల వీచిన గాలులకు ఇళ్లు ధ్వంసమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కుంభంపాటి మహేందర్ ఇల్లు మంగళవారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు ఇంటి రేకుల పైకప్పుతో సహ విరిగిపడ్డాయి. వీటితో పాటు ఇంటి గోడలు, ఎలక్ట్రికల్ వైర్లుఇంట్లో సామాన్లు టీవి తదితర వస్తువులు ధ్వంసమైయ్యాయి. దీంతో భారీగా అస్తినష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడఅర్డీఓ శ్రీనివాస్‌రావు పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. అయన వెంట తహశీల్దార్ హరిబాబు,అర్ఐ సత్యనారాయణలున్నారు.

# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

## అర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మే 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని కెఎన్ఎం కళాశాలలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలనిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎన్నికల నియామావళిని తప్పని సరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, ఎంఇఓ బాలాజీనాయక్, జవహర్‌లాల్, సురేష్, ట్రైనర్లు గుడిపాటి కోటయ్యయాదవ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# నేడు ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

మిర్యాలగూడ, మే 8 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోసం పదేళ్ల కేంద్ర పాలనలో ప్రజా జీవితం దేశ భవిష్యత్ అనే అంశంపైఈనెల 9న గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఎహాల్లో ఉదయం 10గంటల నుండి ఒంటిగంట వరకు సదస్సు నిర్వహిస్తున్నట్లుప్రజా సంఘాల నాయకులు బీసం రామయ్య, డాక్టర్ రాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ రాజకీయ విశ్లేషకులువరకాల ప్రభాకర్ హాజరవుతున్నారని, మిర్యాలగూడలోని ప్రజా సంఘాలు, పౌరసంఘాలు మేధావులు విద్యావంతులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవం తంచేయాలన్నారు.

## కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని బిఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న కారణంగా గతంలో హుస్సేనబాద్‌లోని ప్రభుత్వ భూమి 107 సర్వే నెంబర్‌లో ప్లాట్ నెంబర్లు వేసి గతంలో ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. మిగిలిన కొన్ని ప్లాట్లు నెంబర్లు వెయ్యకుండా ఉన్న కారణంగా ఆ ప్లాట్లను ఈ మధ్య కొంతమంది భూకబ్జా దారులు కబ్జా చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు పిన్నం గనేష్, నూనె బాలు, వలందాసు గండయ్య, బాను తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ ఇవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

ఖమ్మం, మే 8, ప్రభాతవార్త:



కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఇవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు.



సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## శ్రీరామకృష్ణ సాయి మందిరంలో బీజేపీ జాతీయ నాయకులు ఉదయ్ కుమార్‌శెట్టి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీజేపీ జాతీయ ప్రధాన నాయకులు, కర్ణాటక నేత, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రభారి ఉదయ్ కుమార్ శెట్టి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలోని ప్రతిష్టామూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ ట్రస్టు సభ్యులు ఆధ్వర్యంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు, బీజేపీ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ చేనేత శాలువాతో సత్కరించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు సత్కరించారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి లక్ష్మణ్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన గట్టు తేజస్వి నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:



బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని తుర్కపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నష్టం వాటిల్లకుండా వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ సీతరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

### -బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

గుండాల ప్రభాతవార్త:



భువనగిరి కిలాపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆయన గుండాల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. భువనగిరి పార్లమెంట్ స్థానంలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని భాజాపా అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని, ఢిల్లీలో మోడీ, భువనగిరి బూర గెలవాలంటూ తన గెలుపు ప్రజలే నిర్ణయించారని, కేవలం మెజార్టీ కోసమే తమ ప్రయత్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పట్టిపల్లి శ్రీనివాస్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి పడాల శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శులు అరిగె లక్ష్మణ్, పింగళి విజయ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రణమల మధుకర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక, జిల్లా నాయకులు బండ రమేష్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు సింగారం రాజు, గొల్లపల్లి సురేష్, ఆవుల సాయి తేజ, అంబదాస్, బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేసే బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించాలి

### -ఉమ్మడి రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు చింతల మల్లేష్ గౌడ్

భువనగిరి ప్రభాతవార్త:



నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా ప్రజాసేవ చేసే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు చింతల మల్లేష్ గౌడ్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తారని అన్నారు. మాజీ ఎంపీ ధర్మ భిక్షం, దొడ్డి కొమురయ్య, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిరంతరం తపన పడుతున్న బూర నర్సయ్య గౌడ్‌ను బడుగు బలహీన వర్గాల ప్రజానీకం పార్టీల తారతమ్యం లేకుండా గెలిపించాలని ఆయన కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, దొడ్డి కొమురయ్య, జ్యోతిరావు పూలే విగ్రహాలను ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. గతంలో బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా ఉన్న సమయంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి రంగంలో తీర్చిదిద్దేందుకు సుమారుగా తొమ్మిది వేల కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆసుపత్రి రావడానికి అహర్నిశలు కృషి చేశారన్నారు.

## నేడు సిద్దిపేట డిపో నూతన బస్ సర్వీస్ ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:

సిద్దిపేట డిపో అధికారులు రాజాపేట సెక్టార్ వైపు మరో నూతన బస్ సర్వీస్‌ను నేటి నుండి ప్రారంభించనున్నారు. బుధవారం ఆర్టీసీ అధికారులు వివరాలు.. సిద్దిపేట నుండి మధ్యాహ్నం 2:30 బయలుదేరి, కొమురవెల్లికి 3:30 చేరుకుంటుందని, రాజాపేట నుండి 4:30కి బయలుదేరి జగదేవ్ పూర్‌కు 5:00 చేరుకుంటుందన్నారు. సికింద్రాబాద్ స్టేషన్ సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుంది. తిరిగి యాదవిగా రూట్‌లో కొమురవెల్లి నైట్ హాల్ట్ చేసి ఉదయం 5:00 కొమురవెల్లి నుండి బయలుదేరి సికింద్రాబాద్ స్టేషన్ 7:30కి చేరుకుని, తిరిగి 8:00 సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయలుదేరి ఈసీఐఎల్ జగదేవ్ పూర్, రాజాపేట, పాముకుంట, సింగారం సాల్వాపూర్ నాగపురి రాంసాగర్ కొమురవెల్లి సిద్దిపేట 11:30 డిపోకు చేరుకుంటుందన్నారు. ఈ నూతన మూడవ సిద్దిపేట డిపో బస్సు సర్వీస్ను ప్రయాణికులు ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హిందుత్వంపై విషం చిమ్ముతున్న పార్టీలకు హిందువులు గుణపాఠం చెప్పాలి



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణంలోని స్థానిక వినాయక చౌరస్తాలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు పలుమార్లు అయోధ్య అక్షింతలు, ప్రసాదంపై హిందూ సంస్కృతి సాంప్రదాయాలపై అభ్యంతరకరంగా మాట్లాడడాన్ని బజరంగ్దళ్ తీవ్రంగా ఖండిస్తుంది. 500 సంవత్సరాల హిందుల పోరాట ఫలితమైనటువంటి రామ జన్మభూమిలో భవ్య రామ మందిరం నిర్మాణంలో భాగంగా హిందూ సమాజం జరుపుకున్న పండుగను రేషన్ బియ్యం అక్షింతలు అంటూ పలు పార్టీల నాయకులు మాట్లాడడం అహంకారానికి నిదర్శనం అని, హంకారంతో గతంలో కేసీఆర్ హిందూ గాళ్లు బంధుగాళ్ళు అంటూ ఎన్నికల్లో హిందువుల ఆగ్రహంతో ఓటమి చవి చూశాడు అని హిందూ సమాజాన్ని ఏ పార్టీ వారు కించపరిచిన గుణపాఠం తప్పదని, తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని బజరంగ్దళ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత పహకార్యదర్శి తోట భానుప్రసాద్, బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను ప్రసాద్, జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, బజరంగ్దళ్ జిల్లా గోరక్ష ప్రముక్ పొన్నాల వినయ్, పట్టణ కన్వీనర్ నమిల నవీన్, జడల అక్షయ్ కుమార్, బానోతు కిట్టు, విహెచ్పి పట్టణ అధ్యక్షులు కేమోజి మల్లికార్జున్, కార్యదర్శి సాల్వేర్ వేను, బజరంగ్దళ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుష్ప్రచారమే కాంగ్రెస్ మేనిఫెస్టో: భాజపా

## తెలంగాణలో 12 ఎంపీ సీట్లు భాజాపాకు ఖాయం

## జేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**ఆలేరు ప్రభాతవార్త:**

కేంద్రంలో అధికారం రాదని తెలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పోలింగ్ గడువు సమీపిస్తున్న క్రమంలో దుష్ప్రచారాన్ని ఎన్నికల మేనిఫెస్టోగా మార్చుకుందని భువనగిరి భాజపా ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను ప్రజలు మరచి పోయారన్న విషయాన్ని గుర్తురగాలనానరు. రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు అనేది జరిగే పనికాదని, ఎన్నికల అనంతరం భాజపా అధికారంలోకి రావడం తథ్యమని రాజ్యాంగం, రిజర్వేషన్లు మరింత పకడ్బందీగా అమలు అవుతాయన్నారు. ఎన్నికల ఫలాతాల అనంతరం రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు మాత్రం రద్దు అవుతుందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎం పదవి కల్లోలం అవుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తాను అధికారంలో ఉన్నా లేక పోయినా భువనగిరి లోక్సభ స్థానం పరిధిలో రూ.9వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. రాబోయే రోజుల్లో నవరత్నాల పేరిట యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు, పర్యాటకంగా అభివృద్ధి తదితర పనులపై ప్రత్యేక దృష్టిని సారిస్తాయన్నారు. ఈ ఎన్నికల్లో దేశంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమైపోయిందని, తెలంగాణలో భువనగిరితో కలుపుకుని 12 ఎంపీ సీట్లు భాజపాకు వస్తాయన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర పార్టీ నాయకులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు, నంద గంగేష్, మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, సందీప్, కళ్లెం రాజు, నరేందర్, సృజన్, దుసరి రాఘవేంద్ర, సన్నీ, తోట మల్లయ్య, మిట్టపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరినేని స్వప్నకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బాశెట్టి విష్ణు సహధర్మచారిణి సిరినేని స్వప్నకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. బుధవారం భాషెట్టి విష్ణు వివరాలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి అడవుల్లో పెరుగుతున్న వివిధ రకాల గడ్డి జాతి మొక్కల పరాగరేణువులపై డాక్టర్ అల్లం విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పొలెన్ అనాలసిస్ అండ్ టాగ్జనమిక్ స్టడీ ఆఫ్ పోయేసి ఫ్యామిలీ ఇన్ అనంతగిరి హిల్స్, వికారాబాద్ డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్, ఇండియా అనే అంశంపై థీసిస్‌ను ఉస్మానియా యూనివర్సిటీకి సమర్పించగా యూనివర్సిటీ ఆమోదించి అవార్డు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. ఒకవైపు సిద్దిపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజీలో వృక్ష శాస్త్ర లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూనే పార్ట్ టైంగా పిహెచ్‌డిని పూర్తి చేసి చదువాలనే కోరిక బలంగా ఉంటే అటు ఉద్యోగంతో పాటు ఇటు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తునూ చదువుకోవచ్చని నిరూపించినందుకు డాక్టర్ స్వప్నను అందుకు సహకరించిన విష్ణును అభినందించారు.

# అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఆర్ధిక చేయూత

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన దేశపాక యాదయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా బుధవారం డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్ధిక చేయూతను అందించారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి రూ.3వేలు, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, రూ.5వేలు, సీ.ఎన్.రెడ్డి రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో బుర్ర నర్సింహా, సుక్క ముత్యాలు, కొప్పుల బాలరాజు, సుంకిశాల పరమేష్, కొడితాల కరుణాకర్, పొలేపాక చంద్రయ్య, వేముల ఎట్టయ్య, దామెర అనంతచారి, జక్కిడి సాయిరెడ్డి, రెబ్బాస్ సత్తయ్య, నరేష్, చిలకమర్రి శ్రీను, బొగారం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తుర్కపల్లి మండల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పంట నష్టం వాటిల్లిందని, అదేవిధంగా మామిడితోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వ్యవసాయ అధికారులచే పంట నష్టాన్ని, మామిడి తోటల నష్టాన్ని అంచనా వేయించి ప్రభుత్వం పరంగా నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఎండి యాకూబ్ 10 ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు పూర్తిగా రాలి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు.

# ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో పేంట(గడ్డమిది) లక్ష్మి అనారోగ్యంతో మరణించగా కుటుంబానికి బుధవారం ఇంజ నర్సయ్య ఫౌండేసన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఇంజ నరేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, పేంట ఆంజనేయులు, పెంట సిద్ధులు, కాకల్ల సూదకర్, కుందేన రాజయ్మయ, దామోదర్, శంకరయ్య, పెంట భాస్కర్, పెంట ప్రవీణ్, చక్రాల బాబు, పెంట గణేష్, కళెం వెంకటేష్, ఇంజ రాజు, ఇంజ కరుణాకర్, ఇంజ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన గట్టు ఫౌండేషన్ చైర్మన్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన కోట నరసింహ అనారోగ్యానికి గురై బాధపడుతున్న విషయం తెలుసుకొని గట్టు నిఖిల్ ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అతని కుటుంబానికి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏషబోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి



### ఓటు మన జన్మ హక్కు

### ఉద్యోగులు, సిబ్బందితో ఓటరు అవగాహణ ర్యాలీ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**ప్రభాతవార్త సూర్యాపేట :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. బుధవారం లోకసభ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీని యస్.పి.రాహుల్ హెగ్డే, ఇండియన్ ఎక్స్ ప్రెస్ ప్రతినిధులు మూర్తి, శేషు, అంబాసిడర్ దుచ్చర్ల సత్యనారాయణలతో కలసి కలెక్టర్ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు మన జన్మ హక్కు అని, ముఖ్యంగా ఓటు హక్కు ఉన్న యువత తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే ఓటు ఆవశ్యకతపై ఇరుగు, పొరుగు వాళ్ళకు అవగాహన కల్పించి ఓటు సద్వినియోగం చేసుకునేలా యువత కృషి చేయాలని సూచించారు. ఓటరు చైతన్యం పరిచేందుకు అవగాహన ర్యాలీలు తేదీ. 9.5.2024న కోదాడ, 10న హుజూర్‌నగర్, 11న తుంగతుర్తి నియోజక వార్గాలలో బైక్ ర్యాలీలు చేపట్టనున్నట్లు తెలిపారు. సూర్యాపేటలో ఈ రోజు చేపట్టిన ర్యాలీ ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రారంభమైన పాత బస్టాండ్, పి.ఎస్.ఆర్ సెంటర్, వాణిజ్య భవన్, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ చేసుకుంది. తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కును త ఎ ప్ర క వినియోగించుకోవాలని, బైక్ ర్యాలీలో ఎక్కువగా అన్ని వాఖల అధికారులు,



సిబ్బంది పాల్గొనడంపై అందరిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. యస్పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఓటరుకు, ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి అత్యంత రక్షణ, భద్రత కల్పిస్తున్నాం. ప్రతిఒక్కరూ వారి ఓటు హక్కుని సద్వినియోగం చేసుకుని ఎన్నికల రోజు ఓటు వెయ్యాలి అని ఎస్పి విజ్ఞప్తి చేశారు. సెలవు దినం అని ఓటును అశ్రద్ద చేయవోద్దు అని కోరినారు. అనంతరం ర్యాలీలో ఉత్సహంగ పాల్గొన్న శాఖలలో మొదటి స్థానంలో విద్యాశాఖ అలాగే రెండో స్థానంలో డి.ఆర్.డి.ఏ మూడో స్థానంలో మోప్మా, మున్సిపల్ శాఖలకు మోమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్విప్ నోడల్ అధికారి అశోక్, జెడ్.పి.సి.ఈ.ఓ అప్పారావు, డిఆర్‌డిఓ పి.డి.మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, ఏఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనీ ఎస్పీ రాజేష్ మీనా, సి.పి.ఓ ఎల్. కిషన్, ఆర్.డి.ఓ వేణు మదవ్, తహాశీల్దార్ వ్యామసుందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ కొటాచలం, డిఎస్ఓ మోహన్ బాబు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగం ఆగం చేసిన అకాల వర్షాలు















మొదటి పేజీ తరువాయి

గత వారం రోజులుగా తూకాలు వేసి రవాణా సౌకర్యం లేక కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యపు బస్తాలు పూర్తిగా తడిసి ముద్ద అవ్వడంతో అన్నదాతలు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఒకవైపు రవాణా సౌకర్యం లేకపోవడం, మరోవైపు తూకం వేయడానికి అనేక అవంతరాలు సృష్టింస్తుండడంతో రోజుల తరబడి అన్నదాతలు ధాన్యం కొనుగోళ్ళ నిమిత్తం కొనుగోలు కేంద్రాల్లోనే నిరీక్షణలు చేయక తప్పడం లేదు. గుండాల మండలం కేంద్రంతో పాటు తుర్కలాషాపురం, సుద్దాల, బ్రాహ్మణపల్లితో పాటు మోటకొండూర్, ఆత్మకూరు (ఎం) మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలు పూర్తి తడిసి ముద్దవ్వడంతో వాటిని ఆరబెట్టుకోవడానికి అన్నదాతలు పడుతున్న వెతలు అన్ని .. ఇన్ని కావు. ఇప్పటికే రెండు పర్యాయాలు అకాల వర్షాలు దండి కొట్టడంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో తూకాలను వేగవంతం చేయడంతో పాటు తూకం వేసిన బస్తాలను సకాలంలో మిల్లులకు ఎగుమతి అయ్యేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## గత ఎన్నికల కేసుల్లో సంబంధం ఉన్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్‌ల కదలికలపై నిఘా

### - సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

### - జిల్లా ఎస్పి చందనా దీప్తి




**నల్గగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 693 మంది గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్‌లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు జిల్లాలో 1677 పోలింగ్ కేంద్రాలకుగాను గతంలో జరిగిన ఎన్నికల్లో అల్లర్లు, గొడవల ఆధారంగా 313 సమస్యాత్మకం పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి. ఈ సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారిస్తూ ఎఇన్నకల రోజు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు,రాష్ట్ర పోలీసు సిబ్బంది సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ప్రజల్లో బరోసా కలిగించే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు చైతన్యం కల్పిస్తున్నామని, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## ఫెసిలిటేషన్ కేంద్రాల గుడువు రెండు రోజులు పొడిగింపు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** ఫెసలిలిటేషన్ కేంద్రాల గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వారికి ఆయా నియోజకవర్గాల పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఈ నెల 3 నుండి 8 వరకు ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కేంద్రాలను మరో రెండు రోజులు వరకు పొడిగించినట్లు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు ఇంకా పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకొని వారు సత్వరమే వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే, మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంటుకు చెందిన 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సజావుగా పోలింగ్ జరిగేందుకు క్షేత్రస్థాయిలో పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలన్నారు. జనరల్ అబ్జర్వరుకు సకాలంలో రిపోర్టులు సమర్పించాలని తెలియజేస్తూ పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని, మాక్ పోల్, ఈవీఎం యంత్రాల సీల్, అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17-ఏ రిజిష్టర్ల నిర్వహణ, పోలింగ్ పూర్తయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సింహారెడ్డి, హరినాథరెడ్డి, మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.

## సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ కేంద్రాలల్లో అన్ని వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ మండల అభివృద్ధి అధికారులకు, పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. బుధవారం ఆయన ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో మీటింగ్ హాలులో సమావేశమై పోలింగ్ కేంద్రాలలో చేపట్టే వసతులపై సమీక్షించారు. ఎన్నికల కమీషనర్ మార్గదర్శకాల మేరకే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి ఏర్పాట్లు కల్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా నిరజన్ రెడ్డి ఎన్నిక

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఎన్నికకు బుధవారం తెరతీశారు. 3 నెలల అనంతరం కార్యాలయంలో డీసీవో సమక్షంలో పోలీస్ భద్రత మధ్య ఏకగ్రీవ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్ పదవికి ఒకే నామినేషన్ దాఖలైనందున చిన్నపడిశాలకు చెందిన కొప్పుల నిరాజన్ రెడ్డిని చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం డీసీవో ప్రవీణ్ కుమార్ ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీవో మాట్లాడుతూ.. జనవరి 22న అప్పటి చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లుపై 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయగా మాజీ చైర్మన్ కోర్టును ఆశ్రయించగా కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఫిబ్రవరి 12వ తేదీన ఓటింగ్ నిర్వహించి ఫలితం కోర్టుకు అందించామని అన్నారు. ఇటీవల తుది తీర్పు అవిశ్వాసానికి అనుకూలంగా వెల్లడించడంతో నూతన చైర్మన్‌ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఆ నెలలపాటు చైర్మన్ ఎవరనేది ఉత్కంఠంగా మారిన నేపథ్యంలో ఎట్టకేలకు సొసైటీ కమిటీ ఎన్నిక పూర్తి



అయ్యింది. నూతన ఎన్నికైన చైర్మన్ నిరంజన్ రెడ్డి తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని రైతులకు సకాలంలో అందుబాటులో ఉంటూ రుణాలు అందిస్తామని అన్నారు. ఎరువుల కొరత లేకుండా రైతులకు అవసరమైన మేరకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, డైరెక్టర్లు వేముల భిక్షం, పూలపల్లి అశోక్ రెడ్డి, సంగు సురేందర్ రెడ్డి, మానుపాటి బిక్షం, తరాల శ్రీశైలం, అంబటి జోష్నమ్మ, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనాలంటూ నిరసన

అడ్డగూడూరు ప్రభాతవార్త:

వడ్ల కొనుగోలు కేంద్రంలో కాంటాల ఆలస్యాన్ని నిరసిస్తూ బుధవారం చౌల్లరామారం ఐకెపి కొనుగోలు కేంద్రంలో వారి ధాన్యం పోసిన రైతులు వలిగొండ తొర్రూర్ జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో జాప్యం వల్ల రెండు రోజులుగా కురుస్తున్న వానలకు వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయని అన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన వాటిని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలుపై తమకు స్పష్టమైన హామీ ఇస్తేనే రాస్తారోకో విరమిస్తామని



రైతులు చెప్పడంతో పోలీసులు, డీప్యూటీ తహసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి కాంటాలు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతామని రైతులకు సూచించడంతో శాంతించారు.

## బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌పై ఆరోపణలు తగవు

శాలిగౌరారం ప్రభాతవార్త:

బడగు బలహీన వర్గాల బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ భూకబ్జా చేశాడాని కాంగ్రెస్ పార్టీ వారు నిరాధరణ ఆరోపణ చేయడం తగదని తెలంగాణ గౌడ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రేపటి ఎన్నికల్లో నర్సయ్య గౌడ్ గెలుస్తున్నాడనే విషయాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అబద్దపు భూకబ్జాను తెరపైకి తెచ్చి ఓడించాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. భూకబ్జా చేస్తే నిరూపించాలి అని డిమాండ్ చేశారు. ఒక బీసీ నాయకుడు ఎదుగుదల ఆదరణ చూసి అసత్యపు ఆరోపణలు చేస్తే బీసీలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిరణన కుమార్ రెడ్డి ఒక పెద్ద క్రిమినల్, ఆయనే భూకబ్జా చేసిన ఘనుడని అన్నాడు. ఈ



కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు జమ్ము రమేష్, విశ్వకర్మ యోజన తుంగతుర్తి కన్వీనర్ గిరిగాని యాదగిరి గౌడ్, నాయకులు ఎస్‌కే.సయ్యద్, చాడ శ్యాంసుందర్ రెడ్డి, చిత్తలూరి కృష్ణమూర్తి గౌడ్, గూడ సాయి కుమార్, గూడ లింగస్వామి గౌడ్, రావుల గణేష్, ఆలేటి నరేష్, యామగాని హరీష్ గౌడ్, మాదగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు

నూతనకల్,8మే,ప్రభాతవార్త:

ఈ నెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీగా సిసి కెమెరాలను మండల అధికారుల పర్యవేక్షణలో బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరనంలో జరిగేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు వహించాలని ఓటర్లకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో సునీత, ఎస్ఐ జూకూరు సైదులు, ఎంపివో శశికళ, ఆర్ఐ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి శర్మ,పోలింగ్ కేంద్రాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారిపై కూలిన వృక్షం వాహనదారులకు తీవ్ర అంతరాయం

పెన్‌పహాడ్,8మే,ప్రభాతవార్త:



మంగళవారం సాయంత్రం వీచిన అకాల గాలి దుమారానికి మండలంలోఇన జానారెడ్డి నగర్ వద్ద వృక్షం నేలకూలి ప్రధాన రహదారిపై పడటంతో వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.స్థానికులు సంబందిత అధికారుకలు సమాచారం అందించడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.కూలిన వృక్షాన్ని పక్కకు తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూశారు.ఆదే కాకంఉడా మండలంలోని ఆయా గ్రామాలలో చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.దీంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ గాలి దుమారాలకు అధికారులు సకాలంలో అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

తుంగతుర్తి, మే 8 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రావులపల్లి తండాకు చెందిన గుగులోతు హాచ్య గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ బుధవారం మరణించాడు. ఈ విషయం తెలిసి గ్రామానికి చెందిన నిర్మల్ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ గుగులోతు సుమలత రామక్రృష్ణ దహన సంస్కారాల నిమిత్తం రూ.3వేలను తన తమ్ముడు గుగులోతు సురేందర్ ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గుగులోతు సుధాకర్, రాము, హేమ, కాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

తుంగతుర్తి, మే 8 ప్రభాతవార్త:



తుంగతుర్తి పట్టణంలో ఈదురు గాలులకు, బారీగా ఉరుముల తో,మెరుపులకు పిడుగుపాటుకు బర్రె మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి పట్టణానికి చెందిన నెహ్రూ గొమ్ములా కిరణ్ కుమార్ తండ్రి భుజంగరావు లేట్ ఇతని ఇంటి వద్ద చింతచెట్టుకు అతని ఒక గౌడు బర్రెను కట్టి వేశానని సాయంత్రం ఏడు గంటల సమయ ంలో పిడుగు పడటంతో ఆ రైతు గౌడ్ బర్రె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. దీని విలువ రూ.80వేలు ఉంటుందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆ రైతు కోరుతున్నారు.

## వడ్లు కొనాలంటూ నిరసన

అడ్డగూడూరు ప్రభాతవార్త:

వడ్ల కొనుగోలు కేంద్రంలో కాంటాల ఆలస్యాన్ని నిరసిస్తూ బుధవారం చౌల్లరామారం ఐకెపి కొనుగోలు కేంద్రంలో వారి ధాన్యం పోసిన రైతులు వలిగొండ తొర్రూర్ జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో జాప్యం వల్ల రెండు రోజులుగా కురుస్తున్న వానలకు వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయని అన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన వాటిని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలుపై తమకు స్పష్టమైన హామీ ఇస్తేనే రాస్తారోకో విరమిస్తామని రైతులు చెప్పడంతో పోలీసులు, డీప్యూటీ తహసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి కాంటాలు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతామని రైతులకు సూచించడంతో శాంతించారు.

## పిడుగుపాటుతో పాడి గేదె మృతి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన రైతు ముక్కముల శ్రీశైలంకి చెందిన పాడి గేదె మృతి చెందింది. గేదె మృతితో రూ.80వేల నష్టం వాటిల్లిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# నర్సింహ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

### రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేసిన పారిజాత నర్సింహగౌడ్

**చిట్యాల రూరల్, మే 8, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దండ నర్సింహ వడదెబ్బకు గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నర్సింహ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరగోని శ్రీశైలం, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, నాయకులు ఏనుగు పద్మారెడ్డి,



అంతటి శోభ రాజు, గోలి గణేష్, కాటం సత్తయ్య, అంశల సత్య నారాయణ, పబ్బు గిరిప్రసాద్, దేశబోయిన మల్లేష్, జనగాం సత్తయ్య, కర్నాటి అంజిరెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, చిరగోని శ్రీశైలం, మేడి స్వామి, గోలి నరేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణాన్ని తొలగించాలి

### ..ఎంపిడిఓకు గ్రామస్తుల వినతి



**చండూరు రూరల్,7మే,ప్రభాతవార్త:** ఉడతలపల్లి గ్రామంలో వద్దేపల్లి గోపాల్(బిజిఎల్)ఫంక్షన్ హాల్‌లో అక్రమంగా నిర్మిస్తున్న ఎయిటెల్ టవర్‌ను తొలగించాలని కోరుతూ గ్రామ ప్రజల తరుపున కావలి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం పలువరు గ్రామస్తులు స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివోకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ఎంపిడివో సానుకూలంగా స్పందించారని, త్వరలో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మధు, కావలి భాస్కరన, పులకరం నాగరాజు, కావలి కుమార్, కుక్కల వెంకన్న, అలగోని భిక్షం,నీలకంఠ నాగరాజు, గంట వేణు, బుషిపాక అజయ్, బుష్పాక శీను, బుషిపాక బబ్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాలి

### యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ



**చిట్యాల రూరల్, మే 8, ప్రభాతవార్త:** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివిప్యాట్‌ల ద్వారా ఓటు వేసే విధానంపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అధికారులు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈవిఎం, వివి ప్యాట్‌లపై గ్రామాల్లోని ఓటర్లకు అవగాహన కల్పించడంలో సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తే ప్రజలు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు సరైన అభ్యర్థికి ఓటు వేసి ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఓటు హక్కును వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆయన అధికారులను కోరారు.

# రేపు స్వామి వారి సమక్షంలో సుదర్శన హోమం

*నార్కట్‌పల్లి, మే 8 ప్రభాతవార్త*

ప్రసిద్ధ హరిహర క్షేత్రం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో రోహిణి నక్షత్రంను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం.10.30గం.లకు శ్రీ సుదర్శన హోమం నిర్వహించబడుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరీదేవి దంపతులు తెలిపారు.పౌర్ణమి తిథిని పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీన స్వామి వారి సన్నిధిలో మాసకళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని ఆమా కార్యక్రమాల అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాద వితరణ జరుపబడునని వారు తెలిపారు.కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని వారు తెలిపారు.

# దళితుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా - యాదగిరి

*నార్కట్‌పల్లి, మే 8 ప్రభాతవార్త*



దళితుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని , తెలంగాణ ప్రభుత్వం రాబోయే రోజుల్లో దళితులకు ప్రవేశ పెట్టే ప్రతి ఒక్క సంక్షేమ పథకం అర్హులకు అందే విధంగా కృషి చేస్తానని చింత యాదగిరి అన్నారు.బుధవారం తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులుగా చింత యాదగిరి నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేశ్ అధికారికంగా నియమించి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పూర్తి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు గుర్రాల పరమేశ్, పురం సంతోష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మునుగోడు అధ్యక్షుడు సునీల్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో ఉన్న బ్యాంకు ఉద్యోగి ఓటు గల్లంతు

### పోస్టల్ బ్యాలెట్‌లో తన పేరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఏపిజివిబి ఉద్యోగి

**దేవరకొండ, మే 8, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాకు చెందిన డి.మస్తాన్‌వలి తెలంగాణలో నల్లగొండ జిల్లా దేవరకొండలో ఏపిజివిబి బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఎంకెఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు వెళ్ళాడు. కానీ ఆయన పేరు ఓటరు జాబితాలో లేకపోవడంతో షాక్‌కు గురయ్యాడు. దీంతో తెలంగాణలో ఎన్నికల విధులలో ఉన్న బ్యాంకు ఉద్యోగి తన ఓటు గల్లంతు కావడంతో తీవ్ర ఆవేదన చెందారు. సంబంధిత అధికారులను సంప్రదించిన స్పందన లేకపోవడంతో తిరిగి తమ విధులకు వెళ్లిపోయారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరికొంత మంది బ్యాంకు ఉద్యోగుల పేర్లు కూడా ఓటర్లు జాబితాలలో కనిపించడం లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో కూడా ఓటు హక్కును వినియోగించుకోలేని వ్యవస్థలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నామని ఆయన మండిపడ్డారు. తమ ఓటు గల్లంతు కావడంతో ఆంధ్రప్రదేశ్ కర్నూల్ జిల్లా, డోన్ అసెంబ్లీ, నంద్యాల లోక్‌సభ స్థానాలకు ఈ ఎన్నికలలో ఓటు వినియోగించుకోలేకపోవడంతో బాధాకరమన్నారు.

# ఉపాధిహామీ పని ప్రదేశమే... ఎన్నికల ప్రచారానికి వేదిక

*చిట్యాల రూరల్, మే 8, ప్రభాతవార్త:*





పార్లమెంట్ ఎన్నికలు మండుటెండల్లో వచ్చాయి. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వేసవికాలంలో ఎండల దృష్ట్యా ఉదయం 8 గంటల వరకు పలుగు, పార తీసుకొని మహిళలు ఉపాధి హామీ పనులకు వెళుతున్నారు. ఎక్కువ మంది ఉపాధి పని జరిగే ప్రదేశం వద్దనే ఉంటున్నారు. దీంతో అభ్యర్థులు, ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు ఇంటింటి ప్రచారం చేసే సమయంలో వారు ఇళ్లల్లో అందుబాటులో లేకపోవడంతో ఉపాధి పని జరిగే ప్రదేశాల వైపు దృష్టి మళ్లించారు. పనులు చేసే ప్రాంతంలోని ఓటర్ల వద్దకు వెళ్ళి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థులు, నాయకులు రాగానే కూలీలు కాసేపు పని ఆపి వారు చెప్పేది వింటున్నారు.

# బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలి : పబ్బు

*కట్టంగూర్, మే 8,ప్రభాతవార్త*



ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నుంచి బిజెపి తరపున పోటీచేస్తున్న డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈమేరకు బుధవారం మండలంలోని నారగూడెంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను గురించి వివరిస్తూ కేంద్రంలో మోదీని, భువనగిరిలో బూరను గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో కట్టంగూరు సీనియర్ నాయకులు కోమటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, బూత్ అధ్యక్షులు చిల్లా నరేష్, బెజవాడ సంతోష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, అంతుల శంకర్ మహిళా కార్యకర్త పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

*నార్కట్‌పల్లి, మే 8 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిల్లో ప్రతి నెల అమావాస్య జాతరకు వేలాదిగా పలు చోట్లనుండి భక్తులు తరలివస్తుంటారు.ఇలా పుణ్యక్షేత్రానికి తరలి వచ్చే భక్తుల ఆకలిని తీర్చడానికి యల్లారడెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్టు ఆధ్వర యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు.ప్రతి నెలలాగే బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.సత్రంకు వచ్చే ఆర్యవైశ్యులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు కూడా అన్నదానం చేయడం ఇక్కడి ప్రత్యేకత.దాతల సహకారంతో తాము ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహిస్తున్నామని ముున్ముందు కూడా నిర్వహిస్తామని, ఎవరైనా దాతలు సహకరించవచ్చని సత్రం నిర్వాహకులు కోరారు.

# ఎస్ఎంఎస్ పంపండి.... ఓటరు వివరాలు తెలుసుకోండి

*చిట్యాల రూరల్, మే 8, ప్రభాతవార్త:*

లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఓటరు చీటి, బూత్ నెంబర్ తదితర అంశాలు తెలుసుకోవడం తప్పనిసరి. ఆయా వివరాలు తెలుసుకోవాలంటే ఒక్క ఎస్ఎంఎస్ చాలు. మీ ఓటరు కార్డు నెంబర్‌ను ఎన్నికల సంఘానికి సంక్షిప్త సమాచారం (ఎస్ఎంఎస్) ద్వారా పంపి ఓటర్ల జాబితాలో మీ వివరాలను తెలుసుకోవచ్చు. భారత ఎన్నికల సంఘం టోల్‌ఫ్రీ నెంబర్ 1950కు ఎస్ఎంఎస్ పంపించిన కొద్ది క్షణాల్లోనే మీ చరవాణికి వివరాలు వస్తాయి. ఓటర్ల జాబితాలో మీ పేరు, పార్టు నెంబర్, సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్ర వివరాలతో మీ సెల్ ఫోన్‌కి ఎస్ఎంఎస్ వస్తుంది. ఈసిఐ ఓటర్ఐడినెంబర్ పూరించి 1950కి ఎస్ఎంఎస్ చేయాలి.

# రైతులకు కడగండ్లు మిగిల్చిన ఈదురుగాలులు

-నేలరాలిన మామిడి కాయలు
-నష్టపోయిన పండ్ల తోటల రైతులు

*నడిగూడెం, మే08, ప్రభాతవార్త :*





మండలంలో రెండు రోజులుగా ఈదురుగాలులు వీస్తుండడంతో మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి మామిడి సాగు చేయగా ... ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలులు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. మండలంలోని రామాపురం, రత్నవరం, సిరిపురం, కొల్లాపురం, వేణుగోపాలపురం, నారాయణపురం, నడిగూడెం గ్రామాలలో ఎక్కువ ఎకరాలలో మామిడి కాయలు నేలరాలాయి. కోతకు వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. మామిడి తోటలను కాంట్రాక్ట్‌కు తీసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాది మామిడి దిగుబడి ఆశించినంతగాలేదు. వచ్చే దిగుబడి ఈదురుగాలులకు దెబ్బ తినడంతో రైతులు మరింత నష్టపోయారు. ఎకరానికి రూ.20 నుంచి రూ.30వేలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించి మామిడి తోటలను సాగు చేశారు. మార్కెట్‌కు తరలించాలనుకున్న సమయంలో ఈదురుగాలులకు అకాల వర్షాలకు మామిడి కాయలు నేల రాలాయి. దీంతో ఈ ఏడాది కూడా ఇబ్బందులు తప్పవంటున్నారు. ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖాధికారులు గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం మంజూరుకు కృషి చేయాలంటున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు కోరారు.

## వడదెబ్బపై కూలీలకు అవగాహన

*నడిగూడెం, మే08, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంలో ఉపాధి కూలీలకు వడదెబ్బపై వైద్యాధికారులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనుల వద్దకు వెళ్ళి కూలీలకు వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పల్లెదవాఖనా డా.హరినాథ్ మాట్లాడుతూ .. ఓఆర్ఎస్ ద్రావణం ప్రాముఖ్యతను తెలిపారు. ఇంట్లో తయారు చేసుకునే ఓఆర్ఎస్ గురించి, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాతావరణంలో వచ్చే మార్పుతో ఉష్ణోగ్రతలు పెరగడంతో జ్వరాలు వస్తున్నాయని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్ళ వద్దని కాటన్ దుస్తులు ధరించాలని డా.హరినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సురేందర్, హెల్త్‌అసిస్టెంట్‌లు కృష్ణమూర్తి, లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



నేత్రదానం వలన కంటిచూపు కోల్పోయిన మరి కొందరు జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాత్రి శ్రీనివాస నగర్‌లో పోలిశెట్టి స్వరాజ్యం అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత్రదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రదానం ఇంచార్జ్ పైడిమర్రి సుధాకర్, జాయింట్ సెక్రటరీ యాద సుధాకర్, రవికుమార్, కుటుంబ సభ్యులు పోలిశెట్టి బ్రహ్మం, నవీన్, పురుషోత్తం, శ్రీనివాసరావు, విశ్వనాథం, రమేష్, ప్రకాశం, కుక్కడపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మెనూ

*పాలకుర్తి, ప్రభాత వార్త:*

పార్లమెంట్ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం మెనూను ప్రకటించింది. విధులకు హాజరయ్యే సిబ్బందికి 12వ తారీఖున సాయంత్రం 4 గంటలకు సమోసా, మజ్జీగ, ఐదు గంటలకు మజ్జిగ, నిమ్మరసం, ఏడు గంటలకు రైస్ వెజిటేబుల్ కర్రీ, చపాతి, టమాటా పప్పు, పెరుగు ఇవ్వనున్నారు. అలాగే 13న పోలింగ్ రోజు ఉదయం 6 గంటలకు టీ, రెండు అరటి పండ్లు, ఎనిమిది గంటలకు మజ్జీగ, నిమ్మరసం, 11 గంటలకు మజ్జీగ నిమ్మరసం, 12 నుండి 1 గంట మధ్యలో రైస్, ఎగ్గు కర్రీ, వెజిటెబుల్ కర్రీ ఇవ్వనున్నారు. సాయంత్రం మూడు గంటలకు మజ్జీగ నిమ్మరసం, నాలుగు గంటలకు మజ్జీగ నిమ్మరసం, ఐదున్నరకు టీ తో పాటు గుడ్డే బిస్కెట్ ప్యాకెట్ ఇవ్వనున్నారు.

## మురికి కూపాలుగా కాలువలు

*మునగాల ప్రభాతవార్త:*



మురికి కూపాలుగా కాలువలు ఏర్పడిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి బజార్‌లో కాలువ తీయక పోవడంతో కాలువ బురద మయంగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. వేసవి కాలం సాయంత్రం సమయంలో ఆరు బయట కూర్చున్న వారికి దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉందని పలువురు తెలుపుతున్నారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో అధికారుల పాలన అస్తవ్యస్తంగా తయారైంది. దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన అధికారులు

*మునగాల ప్రభాతవార్త:*



పోలింగ్ స్టేషన్లు మండల అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 13న నిర్వహించే ఎలక్షన్‌ల నిర్వహణ లోపం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని ముకుందాపురంలో పోలింగ్ స్టేషన్‌లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహిల్దార్ ఆంజనేయులు, ఎండిఓ రమేష్ దీన్ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నడిగూడెం, మే08, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ అమరవీరుల ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం నడిగూడెంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, రమేష్‌ప్రసాద్, దున్న శ్రీను, గడ్డం మల్లేష్ యాదవ్, ఏపూరి సుధీర్, లింగరాజు, రాము, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, సైదిరెడ్డి, రియాజ్, గోపాల్, శ్రీను, శివకృష్ణ, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు

*మునగాల ప్రభాతవార్త:*



రానున్న పార్లమెంట్ ఎలక్షన్ దృశ్య జిల్లా పోలీస్ అధికారి ఆదేశానుసారం మునగాల మండల పరిధిలో గల కొక్కిరేణి తిమ్మారెడ్డి గూడెం గణపవరం గ్రామాలలో బుధవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కేంద్ర అర్మ్‌డ్ బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఇట్టి కవాతుకు మునగాల సిఐ డి.రామకృష్ణారెడ్డి, ఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, 20 మంది కేంద్ర అర్మ్‌డ్ సిబ్బంది, మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరకు విరాళం

*కట్టంగూర్,మే 8, ప్రభాతవార్త*

మండలంలోని అయిటిపాముల గ్రామముల(గంగాదేవి గూడెం) గంగమ్మ తల్లి జాతరలో గుడి కమిటీ సభ్యులకు బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ రూ.ఐదువేల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో అంతా సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి నీలం నాగరాజు, బూత్ అధ్యక్షులు జూలూరి నాగరాజు, బెజవాడ సంతోష్, కంబాలపెల్లి సైదులు, బొమ్మగాని నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

నేరేడుచర్లటౌన్ మే 8 ప్రభాతవార్త

నేరేడుచర్లలో వాసవి వనితా క్లబ్‌లు, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం వేరు వేరుగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు, ఇతర స్వచ్ఛంద సంస్థల రక్తదాన శిబిరాల సందర్భంలో తమ మానవత్వాన్ని చాటుతూ రక్తదానం చేస్తూ అత్యవసర చికిత్సల సందర్భాలలో రక్తం అవసరం అవుతున్న ఎంతో మంది ప్రమాద బాధితులు, రోగుల ప్రాణాలు రక్తదాతలు నిలుపుతున్నారు. నేరేడుచర్ల పట్టణ పరిసర ప్రాంతాలలో రక్తం అవసరమయ్యే బాధితులకు, రోగులకు లైఫ్ షేర్ ఫౌండేషన్ ద్వారా వ్యవస్థాపకులు పోకబత్తిని రాజేష్ 34 సార్లు రక్తదానం చేయడంతోపాటు గత నాలుగు సంవత్సరాలుగా తన స్నేహితులను రక్తదానం చేయడంలో ప్రోత్సహిస్తూ మానవత్వం కలిగిన యువకులతో రక్తదానం చేయిస్తూ రక్తం అందించడంలో అవిరళ సేవలు లైఫ్ షేర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నారని, పట్టణానికి చెందిన యారవ సురేష్,దేవిరెడ్డి నాగిరెడ్డిలు రక్త దాతలుగా సేవలందించడం గొప్ప విషయమన్నారు.అనంతరం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వీరి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్,



ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, సభ్యులు ఎస్‌కె.యూసుఫ్, చిత్తలూరి సైదులు, ఉప్పల లక్ష్మారెడ్డి, చిలకరాజుశ్రీను, పాశం లూకాస్, చామకూరి వీరయ్య, శ్రీనివాసరెడ్డి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, ప్రధాన కార్యదర్శి జులూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఊట్కూరి నటరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులు, అకాల వర్షం

మేళ్లచెరువు మే 8 ప్రభాతవార్త

మండలంలో గత రెండు రోజుల నుండి భారీ ఈదురు గాలుల వల్ల, అకాల వర్షాల వల్ల మామిడి తోటలలో మామిడి చెట్లకు ఉన్న కాయలన్నీ రాలిపోయి తీవ్ర నష్టం జరిగింది. నిమ్మ తోటలలో భారీ స్థాయిలో చెట్లకు ఉన్న నిమ్మకాయలు రాలిపోయి నష్టం జరిగింది. ఈదురు గాలుల వల్ల అరటి చెట్లన్నీ విరిగిపోయి అరటి తోటలకు, బొప్పాయి చెట్లు విరిగిపోయి బొప్పాయి తోటలకు నష్టం జరిగింది. జమ్ము కప్పుతో ఉన్న ఇండ్లు, తాత్కాలికంగా రేకులు వేసుకున్న ఇళ్ల పైకప్పులు లేచిపోవడం వలన నష్టం జరిగింది. చెట్లు పడిపోవడం వల్ల కొన్ని ప్రదేశాలలో గోడలు కూలాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అకాల వర్షాలతో, ఈదురు గాలు లతో నష్టపోయిన బాధితులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు మే 8 ప్రభాతవార్త

స్థానిక అరకల గణపతి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగాజరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేములూరి వాగు చెరువు ఆక్రమణలపై చర్య తీసుకోవాలి

## ఆక్రమణదారుల వల్ల చెరువు మొత్తం కబ్జామయం

## ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన రైతులు

హుజూర్‌నగర్‌టౌన్ మే 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం యాతవాకిళ్ల గ్రామ పరిధిలో ఉన్న వేములూరు వాగు చెరువును కబ్జా చేస్తున్న వారిపై చర్య తీసుకొని ఆక్ర మణదారుల బారినుంచి చెరువును కాపాడాలని పలువురు రైతులు కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లో ఆర్డీవో వి.శ్రీనివాసులకు చెరువును కబ్జాదారుల నుంచి కా పాడాలని వినతిపత్రం ఇచ్చి వారు మాట్లాడుతూ వేసవికాలం కావడంతో విపరీతమైన ఎండల వల్ల చెరువు చాలా వరకు ఎండిపోయిందని దీనివల్ల కొంతమంది చుట్టు పక్కల భూముల గల వారు దోజర్లు, ప్రొక్లెయిన్లతో చెరువు భూమిని పూర్తిగా ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేములూరు ప్రాజెక్ట్ విస్తీర్ణం 1600 ఎకరాలు ఉండగా చెరువు మొత్తం సగానికిపైగా అనేక మంది ఆక్రమించుకొని ఉన్నారని ప్రస్తుతం ఆక్రమణలు ఇంకా పెరిగి భవిష్యత్‌లో వేములూరు ప్రాజెక్ట్ చెరువు ఉనికే లేకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. చెరువు పరిధిలో గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాలకు చెందిన 5వేల ఎకరాల ఆయకట్టు రైతులు ఉన్నారని అలాగే చెరువు మీద లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అనేక మంది రైతులకు లబ్ది చేకూరుతుందని చెరువు ఆక్రమణలు అడ్డుకోకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు.



అలాగే ఇదే వేములూరు చెరువుపై కొన్ని వందల మత్స్యకారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. వేములూరు చెరువు వాగు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమించుకుంటున్న భూ బకాసురులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వేములూరు వాగు చెరువు భూమిని కాపాడి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండల కార్యదర్శి అమరారావు పున్నయ్య, మత్స్యసొసైటి మాజీ అధ్యక్షులు ఈదా నాగేశ్వరరావు, జొన్నలగడ్డ తిరుపయ్య, చింతకాయల శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, జొన్నలగడ్డ వెంకన్న, ఈదా ఆంజనేయులు, ఈదా సతీష్, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి 16 రోజుల పండుగ

హుజూర్‌నగర్‌రూరల్ మే 8 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామివారి దేవస్థానంలో బుధవారం స్వామివారి16 రోజుల పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి సుప్రభాతసేవ, విశ్వక్సేనారాధన, శ్రీకృష్ణ నికి అభిషేకం, అంకురాలకు పూజ, పుష్పాలతో అష్టోత్తర శతనామావళి, ఆరగింపు, మంగళశాసనం, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఎరగాని భిక్షం, నర్సింహారావు, గురవయ్య, బత్తిని వీరబాబు, కృష్ణ, సుజాత, ఉషారాణి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 8 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పాడి గేదె మృతి

త్రిపురారం,8మే,ప్రభాతవార్త:

వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదవశాత్తు పాడి గేదె మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన మొండి కత్తి స్వాతి తమ పాడి గేదెను మేత కోసం విడవగా,సోమవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు అకాల వర్షానికి ఒక రైతు పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ వైరు తెగిపడి గేదె మేస్తున్న క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురై మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ చేరుకుని పంచనామా నిర్వహించారు. ఈ ఘటనలో సుమారు రూ.60వేలు ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.



# మృతుని కుటుంబానికి హమాలీల ఆర్థిక సాయం

శాలిగౌరారం ప్రభాతవార్త:



శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన హమాలీ నిరుపేద గుండ్లపెల్లి వెంకన్న ఇటీవల వడదెబ్బ మరణించాడు. శాలిగౌరారం హమాలీలు వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు బండారు శేఖర్, ఉపాధ్యక్షులు ఇప్పలపెల్లి యాదగిరి, కార్యదర్శి పోతుగంటి సైదులు, బట్ట శ్రీనివాస్, నిమ్మల యాదగిరి, బండారు ధనుంజయ్, వీరసోములు, హమాలీలు పాల్గొన్నారు.